

# "డబ్బు"

వక్కలంక రామారావు

ఆనందరావుకి ఆ క్రితం రోజే జీతాలు వచ్చాయి. వచ్చిన జీతం వచ్చినట్లుగా పైసా కూడా ఖర్చు చేయకుండా డబ్బంతా తీసుకొచ్చి డ్రాయరు సొరుగులో దాచాడు.

ఆరోజు ఆదివారం. కొత్త రూపాయి కాసులా ఆకాశంలో మిలమిల మెరుస్తున్నాడు ఆదినారాయణుడు. బద్ధకంగా ఒళ్లువిరుచుకుంటూ నిద్ర లేచాడు ఆనందరావు. ఇంటి అద్దె, పాలబాకీ, పత్రికల చందాలు, కిరాణా సరుకులు, బియ్యం, గ్యాస్ సిలిండరు, కరెంటుబిల్లు... ఇలా ఇలా తీర్చాల్సిన బాకీలు, చేయాల్సిన ఖర్చులూ మననం చేసుకుంటూ, జెమినీ టీవీలో 'శుభోదయం' చూస్తూ శ్రీమతి ఇచ్చిన బెడ్‌కాఫీ కొద్ది కొద్దిగా తాగుతున్నాడు తాపీగా.

ఆనందరావుకి వచ్చే జీతం తక్కువేకాని మరీ బొత్తిగా మూడంకెల జీతం మాత్రం కాదు. ప్రావిడెంటు ఫండు, ఇన్సూరెన్స్ ప్రీమియం, ఆర్డీ ఎకౌంటులు, వృత్తి పన్ను వగైరా పోను చేతికి అ వ రా ం బ ా వ త ం ఆరువేలదాకా వస్తుంది.

"ఏవండీ జీతాలు వచ్చాయిగా. ఇవేళ్ళైనా ఆ బియ్యం మూట, కిరాణా సరుకులు ఇంట్లో పడేయించండి. ఈ రోజు మీ ఆఫీసుకు శలవేగా" అంది ఆనందరావు భార్య శకుంతల టీ.వీ వాల్యూమ్ కాస్తంత తగ్గిస్తూ.

"ఓకే అలాగేనోయ్. నువ్వు పదిగంటలకల్లా కాస్తంత భోజనం వడ్డిస్తే, బజారు పనిచేసుకుని, అలా అలా తిరిగి, ఓ మంచి మ్యాటినీ సినిమా చూసి, సాయంకాలం మల్లెపూలు తీసుకుని బుద్ధిగా ఇంటికి వచ్చేస్తా!" అన్నాడు ఆనందరావు.

"సరే. మీకేం మగ మహారాజులు, ఎటైనా తిరిగొస్తారు. శలవురోజున తమరు సినిమా చూడ్డంలో కొత్తేముంది. అందులోనూ దొరగారి జేబునిండా డబ్బు తల్లి ఉరఫ్ లక్ష్మీదేవి గల గలలాడుతోంది" నవ్వుకుంటూ వంట గదిలోకి వెళ్ళింది శకుంతల.

పదిన్నరకల్లా భోంచేసి టిప్‌టాప్‌గా తయారై, తాంబూలం నములుతూ, పేంటు జేబులో పాతిక వందలు కుక్కుకుని, నూనె క్యాను, చేతి సంచులు, కావాల్సిన సరుకుల జాబితా వగైరా సరంజామాతో, శ్రీమతికి నవ్వుతూ టాటాచెప్పి, వీధిన పడ్డాడు ఆనందరావు.

బజారుకి తమ ఇంటికి మరీ అంత దూరమేం కాదు. ఆనందరావు వెళ్లేసరికి బియ్యం కొట్టు యజమాని కాంతారావు 'రండి, రండి' అంటూ కమ్మగా ఆహ్వానించాడు.

"చూడండి కాంతారావుగారూ! క్రితం నెల మీరు ఇచ్చిన బియ్యంలో నూకలు చాలా ఎక్కువ వచ్చాయట. మా శ్రీమతి ఈ విషయమై నెల పొడవునా ధారావాహికంగా సణుగుతూనే ఉంది.

ఈ పొరపాటైనా కాస్తంత మంచి రకం బియ్యం ఇవ్వండి. ఇటుపైన మా ఇల్లాలి సైడునుంచి అలాంటి కంప్లైంటు మాత్రం రాకూడదు".

"భలేవారండీ, మీరు మాకేమీ కొత్త కాదుగా! రెగ్యులర్ కస్టమర్స్ విషయంలో మేము ఎప్పుడూ మెలకువగానే ఉంటాం. గత నెల ఏదో పొరబాటు జరిగి ఉంటుంది. ఈసారి చూడండి నెంబర్‌వన్ బియ్యం ఉన్నాయి."

"ఇంతకీ ధర ఎలాగ? మాకు మామూలుగానే పాతిక కేజీలు కావాలి".

"ధరకేముందండీ. మీకు తెలియంది కాదు. పాతిక కేజీలు యాభై రూపాయలు పడుతుంది."

ఈ ధర వినగానే ఆనందరావు అదోలా అయిపోయాడు. ఏమిటి సుమారు నాలుగువందల రూపాయలు చేసే బియ్యం కేవలం యాభై రూపాయలా! కొంతసేపు అతడి నోటంట ఏ మాటా రాలేదు. చివరకు ఎలాగో తమాయించుకుని "ఏమిటండీ పాతిక్కేజీలూ ఏభై రూపాయలా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"భలేవారండీ సార్! మీకు ధర ఎక్కువ చెబుతామా! పక్క కొట్లో వాళ్లెవరైనా మీకు ఇంతకంటే మరో నాలుగు రూపాయలు తక్కువకు ఇస్తామని అనొచ్చు. మీరు ఆ రకం బియ్యమే తీసుకుంటామంటే అవీ మా దగ్గరవున్నాయ్. కాని క్వాలిటీ బాగుండదు. బియ్యం కాస్తంత ముతక. అక్కడక్కడ బెడ్డలు, నూకలు, మీకు సరిపడవు. తరువాత మీ ఇష్టం."







ఆటవిడుపు
పిల్లల సచిత్ర మాస పత్రిక
ఆగస్టు 2002
సంచిక
విడుదలయింది
మీ కాపీ కోసం
మా ఏజెంట్‌ని
అడగండి


కాంతారావు మాటలు వింటుంటే వీడికి నిజంగా పిచ్చిగాని ఎక్కలేదు గద అనిపించింది ఆనందరావుకి. సరే వాడంత తక్కువ ధర చెబుతున్నప్పుడు మనమెందుకు కాదనాలి. ఏభై రూపాయలు కాంతారావు చేతిలో పెట్టి "బియ్యం మీ మనిషిచేత మా ఇంటికి పంపించండి. అతని కూలి ఇదిగో" అంటూ మరో రూపాయి తీసి ఇవ్వబోయాడు.

"అక్కర్లేదు. ఉంచండి. ఎప్పుడూ బేరం ఆడనివారు ఈ రోజెందుకో బేరం ఆడారు. నాకిచ్చిన ఏభైలోనే కూలి సరిపుచ్చుతాను, మీరు వెళ్లిరండి" అన్నాడు కాంతారావు.

ఆనందరావుకి మనసంతా అదో ఇదిగా ఉంది. "ఏమిటి ఇదంతా! వీడు ఇంత తక్కువ ధర ఎందుకు తీసుకున్నాడు? హఠాత్తుగా మన దేశానికి ఏ అమెరికా నుంచో బియ్యం ఉచితంగా రాత్రికి రాత్రి ఓడలనిండా వచ్చి పడిపోలేదు గదా!" ఆలోచనలకి అంతటితో బ్రేకు వేసి

### అది నా తప్పా

సంజయ్ నారంగ్ సుస్మితా సేన్ విడిపోవడానికి కారణం నేను కాదు అంటోంది సెలీనా. 'వారిద్దరూ ఎప్పుడో విడిపొయ్యారు. ఆ విషయానికీ నాకు' సంబంధం లేదు, అయినా సంజయ్‌నారంగ్ లాంటి వాడ్ని నేను ఎలా సెలెక్ట్ చేసుకుంటాను. అతను నా తండ్రి వయస్సు వాడు' అని సెలీనా ఘాటుగా సమాధానమిస్తోంది.

'వస్తానండీ!' అంటూ మెట్లు దిగాడు ఆనందరావు.

ఆనందరావుకి ఈ ఆనందాన్ని తట్టుకోవడం కష్టంగానే ఉంది. అర్జెంటుగా సిగరెట్ ఒకటి తగలేస్తేగాని బుర్ర సెటిల్‌కాదు, సిగరెట్ పేకెట్టుకోసం జేబులు తడుముకున్నాడు. ప్రియునికి దూరమైన ప్రేయసిలా జేబులో అగ్గిపెట్టె ఒంటరిగా గలగలలాడింది, పక్కనే ఉన్న సిగరెట్ బడ్డీ దగ్గరికి వెళ్లి ఏభైరూపాయలనోటు ఇచ్చి ఒక గోల్డ్‌ఫ్లేక్ ఫిల్టర్ పేకెట్ ఇమ్మన్నాడు.

"అబ్బో! ఇంత పెద్ద నోటు ఇస్తే ఎలా సార్, చిల్లర లేదు."

"నాకు కావాల్సింది సింగిల్ సిగరెట్ కాదయ్యా బాబూ, ఒకపేకెట్, సరేనా!"

"పేకెట్టే, పేకెట్టయితే మాత్రం పొద్దుటే ఏభై కాయితం ఇస్తే చిల్లర ఎక్కడ నుంచి తెచ్చేది సారూ".

"పోనీ ఏభైకి చిల్లర లేకపోతే ఈ ఇరవై రూపాయల నోటు తీసుకో".

"ఇంతకన్నా తమ దగ్గర చిన్న కాగితాలు లేవా బాబూ?"

"ఏమిటి? ఇరవై రూపాయల కాగితం వీడి దృష్టిలో పెద్ద కాగితమా?" మనసులోనే అనుకుని ఇరవైకి బదులుగా పది నోటు తీసి ఇచ్చాడు.

"దీనికీ చిల్లర లేదు బాబూ. రెండు పేకెట్లిచ్చాను. తీసుకుపోండి." పదిరూపాయలకు రెండు సిగరెట్ పేకెట్లా! ఈ రోజున ఈ

(18వ పేజీ చూడండి)

దుకాణాలవాళ్లందరికీ ఏదో వచ్చింది. గతరాత్రి ఈ వీధి చివర ఎక్కడో ఏదో విష వాయువు లీకై దాని ప్రభావంతో వీళ్లంతా ఇలా మతి చలించి రేట్లు తగ్గించేశారేమో! లేదా వీణ్ణి ఏ పిచ్చి కుక్క అయినా కరిచి ఉండాలి."

ఆలోచిస్తూనే "సరే. చిల్లర లేకపోతే ఏం చేస్తాం. రెండు పేకెట్లే ఇయ్యి" అన్నాడు ఆనందరావు. రెండు పేకెట్లూ తీసుకుని ఒకటి జేబులో పెట్టి, మరో పేకెట్ ఓపెన్ చేసి ఓ సిగరెట్ తీసి వెలిగించి ముందుకు కదలబోయాడు.

"సార్ చిల్లర తీసుకోకుండానే వెళ్ళిపోతున్నారు. ఇదుగో తీసుకోండి" అంటూ ఒక రూపాయి బిళ్ల చేతిలో పెట్టాడు బడ్డీవాడు. రూపాయిబిళ్ల జేబులో వేసుకొని, ఆశ్చర్యాన్ని ముఖంలోనే దాచుకుని, మళ్లా రోడ్డంట బయలుదేరాడు ఆనందరావు.

ఆనందరావుకి కిరాణా కొట్లోనూ ఇదే అనుభవం ఎదురయ్యింది. నెల నెలా సుమారు వెయ్యి రూపాయలపైన అయ్యే కిరాణా సరుకుల వ్యయం కేవలం వంద రూపాయలతో సరిపోయింది. సరకులన్నీ సంచులలో సర్ది తమ ఇంటికి పంపించే ఏర్పాటు చేసి హుషారుగా కూనిరాగం తీస్తూ సినిమా థియేటరు వైపు బయలుదేరాడు.

సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. బయట ఎక్జిబిట్ చేసిన సినిమా బొమ్మలు పరికించి ఒకసారి తలెత్తి టికెట్ కౌంటర్స్ వైపు చూశాడు. ఫస్టుక్లాసు మూడు రూపాయలు, సెకండ్ క్లాసు రెండు రూపాయలు, థర్డ్ క్లాసు రూపాయి. రిజర్వుడు నాలుగు రూపాయలు నవ్వుతూ దర్శన మిచ్చాయి నాలుగు బోర్డులు.

## "డబ్బు"

(5వ పేజీ తరువాయి)

పదిహేను రూపాయల టికెట్ ధర ముష్టి మూడు రూపాయలా? ఈ రోజు ఏదో జరగకూడనిదే జరిగింది. ఒకసారి తనను తాను గిల్లి చూసుకున్నాడు ఆనందరావు. ఏమీ తేడా కనిపించలేదు. మూడు రూపాయల క్యూలో నిలబడి టికెట్టు సునాయాసంగానే సంపాదించాడు. థియేటర్ లోపల కూర్చున్నాక ఎంతో హాయిగా అనిపించింది. ఈ ధరలన్నీ ఇలాగే ఉండిపోతే తను ప్రతినెలా ఎంత ఖర్చు చేసినా రెండు వేలకు మించి ఖర్చు కాదు. అంచేత నెలకు సుమారు నాలుగువేల రూపాయలదాకా పొదుపు చేయవచ్చు. నెలకు నాలుగు వేలంటే ఏడాదికి సుమారు ఏభై వేలు. అంటే నాలుగు సంవత్సరాల్లో ఎంత లేదన్నా రెండు లక్షలు పోగెట్టవచ్చు. ఆ డబ్బుతో ఓ చిన్న డాబా వేసుకుని, తనూ శకుంతలా అందులో చిలకా గోరింకల్లా కాపురం చేయొచ్చు. అటుపైన తమ పాత టీ.వీ. స్థానంలో మరో కలర్ టి.వి, ఖరీదైన ఫర్నిచరు, వెట్ గ్రయిండరు, వాషింగ్‌మెషీన్ ఇలా ఇలా ఇంకా ఇంకా ఎన్నెన్నో కొనుక్కోవచ్చు.

ఆనందరావు ఆనందతరంగాలకి సడన్‌గా మరోసారి బ్రేకు పడింది, అన్ని వస్తువుల ధరలూ ఊహించనంతగా తగ్గిపోయాయి. కాని ఇళ్లస్థలాల ధరలు, ఇల్లు కట్టుకునే మెటీరియల్ ధరలు అన్నిటిలా తగ్గకుండా ఎప్పటిలాగానే ఉంటే తను నిలువ చేయబోయే రెండు లక్షలకు ఇల్లు మాట దేవుడెరుగు కనీసం ఇంటి స్థలం రావడం కూడా కష్టమే! ఈ ఆలోచనరాగానే ఒక్కసారి షాక్ తిన్నాడు ఆనందరావు. వెంటనే థియేటర్ వదిలి బయటకు వెళ్లి ఇళ్ల ధరలు వాకబు చేద్దామా అనిపించింది.

అయినా సినిమా చూడకుండా బయటకు పోవడం ఇష్టంలేక ఎలాగో తమాయించుకుని మళ్లీ తన సీట్లో చతికిలబడ్డాడు. ఇంతలో అతడిముందు వరుసలో ఇద్దరు పెద్ద మనుషులు వచ్చి కూర్చున్నారు. కూర్చుంటూనే వాళ్లిద్దరూ కబుర్లలో పడ్డారు.

"ఏం బావా! ఈ సినిమాహాలు బేరం పెట్టాడటగా ఎంకట్రావు నిజమేనా?"

"నిజమే! ఏం. నువ్వుగాని కొంటావా ఏంటి అలాగడుగుతున్నావ్?"

"సరైన రేటుకొస్తే కొనాలనే ఉంది, ఇంతకీ ఇది కట్టడానికి ఎంత కరుసై ఉంటుందంటావ్?"

"ఎంతో అవ్వకపోవడమేమిటి. అప్పట్లో సుమారు ఓ ఏభై లచ్చలయ్యుంటది."

"అయితే ఇప్పుడు ఎంత సెబుతాడంటావ్?"

"సెప్పటానికేముంది. రేట్లన్నీ బాగా పడిపోయినాయి గదా. పాతిక లక్షల కాడికైతే ఇచ్చేత్తానంటున్నాడట. కాని ఇంతవరకూ ముందుకొచ్చి ఇరవైకాడికి కూడా అడిగినోడు లేడంట. అదీ సంగతి".


"అయితే మనకి ఇరవైలోపే పడిపోద్దంటావ్."


"నేనేమీ అనను. రేపు మా బామ్మరిదిని పంపి దాని ఓనరు ఎంకట్రావుని అసలు ఎంతకిచ్చేది ఇవరం పూర్తిగా అడిగిరమ్మంటాను. ఆల్లిద్దరికీ శానా దోస్తీలే. పదిహేను ఇరవైకి మద్దెన పడేలా సూస్తాడు. సరేనా".

"సరే దానికేముంది. రేపు గాని పరాకుపడి మీ బామ్మరిదిని పంపడం మరిసిపోయేవు సుమీ."

ఇంకా వాళ్లిద్దరూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఈలోగా సినిమా ప్రారంభమైంది. ఆనందరావుకి సినిమా కథ ఏమీ బుర్రకెక్కటం లేదు. వీళ్లమాటలను బట్టి ఇళ్లరేటు, ఇళ్ల స్థలాలరేట్లు కూడా బాగా డౌనైపోయి ఉంటాయి. ఇంత పెద్ద థియేటర్ పాతికలక్షలు ఖరీదు చెయ్యదంటే తమకు రెండు లక్షలకు ముచ్చటగా ఓ డాబా ఇల్లు రావడంలో ఆశ్చర్యం లేదు. ఈ ఆలోచన రాగానే అతగాడి మనసు మరోసారి అప్పుడే పాలు తాగిన లేగదూడలా చెంగు చెంగున గంతులేసింది. తన జేబులోని డబ్బుని మరోసారి తడిమి చూసుకుని జేబునిండా స్వీట్సు నింపుకున్న కుర్రాడిలా తీయని ఊహల్లో తేలిపోతున్నాడు.

సినిమాకి శుభం కార్డు పడింది. ఇంటిదగ్గర రిక్షా దిగుతుండగానే అర్ధరూపాయి రిక్షావాడి చేతిలో పెట్టి, వాడు చిల్లర తిరిగి ఇస్తున్నా తీసుకోకుండా, పావలా ఇచ్చికొన్న మల్లెపూల





### గాడ్‌ఫాదర్

ఫ్లాప్ హీరో తుషార్‌కపూర్ నాకు రామ్‌గోపాల్ వర్మ లాంటి గాడ్‌ఫాదర్ అవసరం లేదు అంటున్నాడు. ఎందుకలా అనడిగితే 'నా మీద నాకు నమ్మకం ఉంది ఎప్పటికైనా నేను మంచి నటుడినని నిరూపించుకుంటాను' అని స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాడు. *(యాక్షన్ రాని హీరోలు రామూకి ఇష్టం ఉండదని తుషార్‌కి తెలిసిపోయిందా!)*

దండను వాసన చూసుకుంటూ తొందర తొందరగా మెట్లెక్కి తమ వాటా తలుపు తట్టాడు ఆనందరావు. అన్ని వస్తువుల ధరలూ అమాంతంగా పడిపోవడం, జేబులోని డబ్బంతా జేబులోనే మూలుగుతుండటం, రాబోయే కాలంలో తాము దాచబోయే డబ్బు, కొనబోయే ఇల్లూ ఇవన్నీ శకుంతలతో ఎప్పుడు చెబుదామా అని తహతహలాడిపోతోంది అతగాడి మనసు.

"శకూ....... శకుంతలా!!"

ఎవ్వరూ పలకలేదు. పిచ్చి మొద్దు పెరట్లో మొక్కలకు గోతులు తవ్వుతూనో పాదులకు నీళ్లు పోస్తూనో, బావి దగ్గర అంట్లు తోముతూనో, ప్రతిక్షణం ఏదో పుణుక్కుంటూ ఉంటుంది. ఇటుపైన 'శకూ'ని ఇలా కష్టపడనివ్వకూడదు. సుకుమారంగా, గులాబీ రేకుల్లా, అపురూపంగా ఉండాల్సిన ఆమె అరచేతులు ఈ పాడు పనుల్లో పడి మొద్దుబారిపోకూడదు. ఇటుపైన ఆమెను పువ్వుల్లో పెట్టి చూసుకోవాలి. నెలకి ఓ పదిరూపాయలు పడేస్తే పనిమనిషి కుదురుతుంది. పనంతా ఇక మీదట అదే చూసుకుంటుంది! ఆనందరావు ఆలోచనల గుర్రం గట్టి సకిలించి మరోసారి ముందుకు దూకింది. ఆ గుర్రం కళ్లెంలాగి, పరుగువేగం తగ్గించి మరోసారి తలుపు తట్టాడు ఆనందరావు.

"శకూ! శకూ! శకుంతలా..." గట్టిగా అరుస్తున్నాడు ఆనందరావు.

"ఏవిటండీ ఆ కలవరింతలు. నేనిక్కడేవున్నాను. ఏమైనా పీడకల వచ్చిందా?" పక్కనే పడుకున్న శకుంతల త్రుళ్లిపడి లేచి పెద్ద లైటు ఆన్ చేసి ఆనందరావుని గట్టిగా కుదుపుతూ అంది.

ఆనందరావు ఎలాగో అతికష్టంమీద కళ్ళు తెరిచాడు. శరీరమంతా చెమటలు పోశాయి. ఒక్క నిముషం తాను ఎక్కడ ఉన్నదీ అర్థం కాలేదు. బుర్రంతా గజిబిజిగా, అదో ఇదిగా ఉంది. శకుంతల ఇచ్చిన చల్లని మంచినీళ్లు తాగాక ఎలాగోకాస్తంత తమాయించుకున్నాడు. 'కల' అని తెలియ లేదు.

"ఏమండీ ఏం జరిగింది? నిద్దట్లో ఎందుకంత బిగ్గరగా అరిచారు? ఏదైనా పీడకల వచ్చిందా?" పక్కనే కూర్చుని లాలిస్తూ అడిగింది శకుంతల.

"పీడకల కాదు. బంగారంలాంటి కల! అసలు నాకిది 'కల' అనే అనిపించలేదు. అందుకే అలా అరిచివుంటాను. అయినా తెల్లవారుఝామున వచ్చిన కలలు తప్పక నిజమౌతాయంటారు. నాకు వచ్చిన కల ఎంత తీయనిదో చెబుతాను విను" అంటూ తనకు వచ్చిన 'కల'ను 'ఏ'నుండి 'జడ్' వరకూ అక్షరం పొల్లుపోకుండా అందంగా వర్ణించి చెప్పాడు ఆనందరావు.

ఆనందరావు 'కల'లో కొందామనుకున్న వస్తువుల లిస్టులో పట్టుచీరలు, నగలు లేనందుకు శకుంతల ముఖం కాస్తంత చిన్నబోయింది. అయినా ఆయనకు వచ్చినది కలే గదా అని ఎలాగో సరిపుచ్చుకుంది.

"ఏమండీ! మీతోపాటు నాకూ ఇంతక్రితమే ఓ చిన్న పీడకల వచ్చింది. ఆ కల వచ్చాక బెంగతో నా మనసంతా అదోలా అయిపోయింది. ఆ కలలో మాదిరి జరిగితే ఇటుపైన రోజులు గడవడం ఎలా గరా భగవంతుడా అనుకుంటూండగానే హఠాత్తుగా మీ కేకలు వినిపించి నా కల కాస్తా చెదిరిపోయింది. అంతేకాదు మీ కల గురించి విన్నాక నా కలంతా తీరిపోయింది."


"ఇంతకూ ఏమిటి నీకు వచ్చిన కల?" ఆసక్తితో అడిగాడు ఆనందరావు.

"ఏముంది. మీ జీతం హఠాత్తుగా ఆరువేల నుంచి రెండు వేలకు పడిపోయిందట. ధరలు ఇలా మండిపోతుండగా కేవలం రెండువేలతో మన రెండు బ్రతుకులూ ఎలా గడుస్తాయా అని డీలా పడిపోయాను. మీ కలలో ధరలు విన్నాక ఆ భయం కాస్తా తీరిపోయింది" భారంగా ఊపిరి పీల్చింది శకుంతల.

"అయితే శకూ నీకూ కల తెల్లవారుఝామునే వచ్చిందన్నమాట. నాకు వచ్చిన కలలోలాగ ధరలు ఎంత తగ్గినా, నా జీతం నీ కలలో మాదిరిగా రెండువేలే అయితే మన బ్రతుకుల్లో మార్పేమీ ఉండదు. నా కలకు నీ కలను జోడిస్తే మనకు ఎప్పట్లా కలతలు తప్ప మరేం మిగలవు. నీ కల అబద్ధమై నా కల ఒక్కటీ నిజమైతే ఎంత కమ్మగా ఉండును" అన్నాడు భారంగా ఆనందరావు.

"ఇంకా నయం. మీ కల నిజం కావడం మాట దేవుడెరుగు. మీ కల అబద్ధమై నా కల ఒక్కటీ నిజమైతే పరిస్థితి ఎంత భయంకరంగా ఉంటుందో ఒక్క క్షణం ఊహించండి. ఇద్దరి కలలూ నిజమైనా ఇప్పటి మన మామూలు జీవితానికి ఏ భయమూ ఉండదు. మనిషికి 'పేరాశ' ఒక శాపమైతే "తృప్తి' ఒక వరం. ఇప్పుడు మాత్రం మనకి ఏం లోటొచ్చింది. ఉన్నంతలో హాయిగా ఉన్నాం! మనకు తోడు ఒక బాబు కూడా ఉంటే..." అంటూ గోడనున్న బాలకృష్ణుని ఫోటో వంక చూస్తూ, లైటు తీసేసి ఆనందరావు కౌగిలిలో మత్తుగా, మెత్తగా, గమ్మత్తుగా హత్తుకుపోయింది శకుంతల.

వేకువ అవుతున్నా కాకుల కూతలు, కొక్కొ రో కోలు, ఎదురింటి డాబాలోని పిండి మరచేసే 'డబ్బు డబ్బు' చప్పుళ్లూ వాళ్లిద్దరికీ ఏమాత్రం వినిపించలేదు. ❋



### ఉత్తమ నటి అవార్డు

'చాందినీ బార్' చిత్రానికి బాలీవుడ్ నటి టబూ, మిత్ర్ మై ఫ్రెండ్ ఆంగ్ల చిత్రానికిగానూ దక్షిణాది నటి శోభనలను ఉత్తమ నటీమణులుగా నేషనల్ అవార్డుకు సంయుక్తంగా ఎంపిక చేశారు. హిందీ చలన చిత్రం 'లగాన్' 8 అవార్డులను అందుకుంది. సౌందర్య నిర్మించిన కన్నడ చిత్రం 'ద్వీప' ఉత్తమ చిత్రంగా ఎంపికైంది.

